25-06-2025_Layout 1 24-06-2025 09:09 PM Page 1

జనం కోసం..
అక్షర సమరం

# ఇదీ సంగతి

■ సంపుటి : 3 సంచిక : 289 | 25 జూన్ 20225 | హైదరాబాద్ బుధవారం | 4 పేజీలు ■



# దొంగల ముఠా అరెస్ట్

## రూ. 43 లక్షల నగదు, 59 గ్రాముల బంగారం స్వాధీనం



**(సయ్యద్ మొబిన్, ఇదీసంగతి ప్రతినిధి) :**

హైదరాబాద్ : మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగల ముఠాను అదుపులోకి తీసుకొని రూ. 43 లక్షల నగదు, 59 గ్రాముల బంగారం, కారు, బైకులు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 18 మంది దుండగులను అరెస్ట్ చేసినట్టు అధికారులు తెలిపారు. బోయిన్ పల్లి నివాసితుడు హరిరామ్ ఇచ్చిన ఫిర్యాదుపై మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడు చెప్పిన వివరాల ప్రకారం.. ఐదుగురు అనుమానాస్పద వ్యక్తులు హరిరామ్‌కు పరిచయం అయ్యారు. తర్వాత రాధేశ్యామ్, రాంబాబు కలిసి హరిరామ్ కార్యాలయానికి వచ్చి డబ్బు వాస్తవం తెలుసుకొని తమ మిత్రులకు సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత నలుగురు అనుమానితులు రాచకొండ పోలీసులుగా ప్రవర్తిస్తూ కార్యాలయానికి వచ్చి, వారిలో ఒకరు కేశవులు పేరుతో ఐడీ కార్డ్ చూపించారు. వెంటనే హరిరామ్‌పై దాడి చేసి, నగదు, మొబైల్ ఫోన్లు లాక్కొని పరరాయ్యారు.

**నింధితుల వివరాలు..**

కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చంద్ర శేఖర్ వర్మ, నాగరాజు కుమార్ వర్మ, శ్రీశైలంకు చెందిన బొద్దూజు ప్రవీణ్, నాగర్ కర్నూల్‌కు చెందిన పోలీసు ఉద్యోగి కేశవులు, నల్గొండకు చెందిన విజయ శేఖర్ రాజు, లింగంపల్లి చెందిన వినోద్ కుమార్, మేడ్చల్‌కు చెందిన రాంబాబు నాయక్, హైదరాబాద్‌కు చెందిన భాను ప్రకాష్, యాకుత్ పురాకు చెందిన షారూక్ ఖాన్, పశ్చిమ గోదావరికి చెందిన ఉమా మహేశ్, మేడ్చల్‌కు చెందిన వెంకటేష్, సికింద్రాబాద్‌కు చెందిన రాధేశ్యామ్, మహబూబ్ నగర్‌కు చెందిన తిరుమలేశ్ అలియాస్ టోనీ, మణికొండకు చెందిన దినేశ్, మేడ్చల్‌కు చెందిన రోషన్ సునీల్, అరవింద్, రాజేష్, జవహర్ నగర్‌కు చెందిన సురేందర్ అలియాస్ చిన్ను, ఇలా మొత్తం 18 మంది అరెస్టు అవగా, సురేష్, తేజ, శ్రీకాంత్, సాయిబాబా, ఆటో బాబా అలియాస్ బబ్లూ, అశోక్, పాషా, భాస్కర్, మహేశ్, ఫారూక్ అనే వారు పరారీలో ఉన్నారు.

నిందితుల నుంచి రూ. 43,21,200 నగదు, 57.193 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు కార్లు – స్విఫ్ట్ డిజైర్, కియా కేరెన్స్, నాలుగు ద్విచక్ర వాహనాలు, 23 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చంద్ర శేఖర్ వర్మ, నాగరాజు కుమార్ వర్మ అనే సోదరులు పెద్ద మొత్తంలో నగదును బాధితులను లక్ష్యంగా చేసుకొని తక్కువ ధరకు బంగారం ఇస్తామంటూ నమ్మించి మోసం చేశారు. జూన్ 18న బ్లూసీ హోటల్లో 15మందితో సమా వేశం జరిపి దొంగతనంపై వ్యూహం రచించారు. అనంతరం కేశవులు సహా మరికొందరు పోలీ సుల్లాగా నటించి కార్యాలయం లోకి వెళ్లి దాడి చేసి నగదు, ఫోన్లు తీసుకొని పరార య్యారు. పరారైన సమయంలో మరో వాహనాల స్వాధీనం బృందానికి చెందిన నలుగురు దుండగులు నగదు లాక్కొన డంతో ముఠాలో మతభేదాలు వచ్చాయి. దీంతో స్థానిక ముఠా సభ్యులు వారిని పట్టుకుని దాడి చేశా రు. పోలీసులు లోతైన దర్యాపు చేపట్టి సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించడంతో అసలు నిజాలు బయటపడ్డాయి. ఈ ఘటనలో రెండు వేర్వేరు ముఠాలు ఉన్నట్టు గుర్తించారు. మొద టిది బంగారం మోసం చేసి దోపిడీ చేసిన ముఠా కాగా, రెండవది వాహనాల స్వాధీనం పేరు తో అసలైన దొంగల దగ్గర డబ్బు లాక్కున్న ముఠా.కార్యక్రమంలో డీసీపీ నార్త్ జోన్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్, అదనపు డీసీపీ పి. అశోక్, ఏసీపీ మహాం కాళి డివిజన్ సైదయ్య నేతృత్వంలో మార్కెట్ ఎస్ హెచ్‌వో రామ్‌చందర్, డీఐ షకీర్ అలీ, ఎస్ఐలు శివ శంకర్, గిరిధర్, మమత, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# కేశవగిరిలో డ్రగ్స్‌పై అవగాహన

**(మతీన్, ఇదీసంగతి ప్రతినిధి) :**

హైదరాబాద్ : సీనియర్ అధికారుల ఆదేశాల మేరకు, కేశవగిరిలోని ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు పూర్తిసాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి చంద్రాయణగుట్ట ఏసీపీ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మత్తు పదార్థాల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఎలా బలవుతుందో వివరించి, వాటి నుంచి దూరంగా ఉండాలని సూ చించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లై న్ మోసాలపై వివరించారు. ఈ సమావేశానికి సుమారు 250మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ ఆర్. గోపీ మాట్లాడుతూ.. ఇటు వంటి కార్యక్రమాల ద్వారా యు వతలో అవగాహన పెంపొందించాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల నుంచి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



జనం కోసం..
అక్షర సమరం

# ఇదీ సంగతి



సంపుటి : 3 సంచిక : 289 | 25 జూన్ 20225 | హైదరాబాద్ బుధవారం | 4 పేజీలు

# 1130 మొబైల్ ఫోన్ల రికవరీ




**రూ. 3.5 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లను స్వాధీనం**

**(మతీన్, ఇదీసంగతి ప్రతినిధి) :**

హైదరాబాద్ : ప్రస్తుతం మొబైల్ పరికరాల వినియోగం పెరగడం తో మొబైల్ ఫోన్ల దొంగతనం/కోల్పోవడం గణనీయంగా పెరిగింది. ఈ ఫోన్లు తర్వాత వివిధ మార్గాల ద్వారా స్వాధీనం చేసుకున్న వ్యక్తుల చే ఉపయోగించబడుతున్నాయి. అటువంటి మొబైల్ ఫోన్లను గుర్తించడానికి సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ (CEIR) అనే సౌకర్యం ఉంది. రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీ ఎస్ ఆదేశాల మేరకు CEIR పోర్టల్ సహాయంతో కోల్పోయిన/దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను రికవరీ చేయడానికి CCS ఎల్బీనగర్, మల్కాజిగిరి, భువనగిరిల లో ఐటీ సెల్ సహకారంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ ప్రత్యేక బృందాలు రెండు నెలల వ్యవధి లో సుమారు 1130 మొబైల్ ఫోన్లను రికవరీ చేశాయి. వీటి విలువ రూ. 3.5కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు రాచకొండ పోలీసులు పై రికవరీతో సహా సుమారు 3694 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. మంగళ వారం రాచకొండ పోలీస్ కమిషనర్ కోల్పోయిన మొబైల్ ఫోన్లను వాటి నిజమైన యజమానులకు అందజేసి వారితో మాట్లాడారు.

రాచకొండ పోలీసుల పనితీరుపై వారి అభిప్రాయాలను తీసు కున్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రజ లకు మొబైల్ ఫోన్లలో నిల్వ చేయబడిన విలువైన సమాచారాన్ని రక్షించుకోవాలని సలహా ఇచ్చారు. నిజమైన యజమానులు రాచకొండ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా తమ మొబైల్ పరికరాలను తిరిగి పొందినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన రాచకొండ పోలీసుల పని తీరును ప్రశంసించారు. రాచకొండ పోలీస్ కమిషనర్ వి. అరవింద్ బాబు డీసీపీ క్రైమ్స్, కరుణా సాగర్ ఏసీపీ క్రైమ్స్, ప్రత్యేక బృందాలు, సీసీఎస్ ఐటీ సెల్ అధికారుల ప్రయత్నాలను ప్రశంసించారు. ఈ ప్రయత్నాలను కొనసాగించాలని బృందాలను ఆదేశించారు. కరుణా సాగర్, ఏసీపీ క్రైమ్స్ నోడల్ ఆఫీసర్‌గా ఉంటూ ప్రత్యేక బృందాల పనిని పర్యవేక్షించారు. ఈ బృందాలలో ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, ఏఎస్ఐ, హెచ్‌సీ, పీసీ, సీఈఐఆర్ పోర్టల్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ముస్లిం లీడర్స్ కాన్ఫరెన్స్‌కి హాజరు కావాలి

**(హైదరాబాద్ ఇదీసంగతి) :**

హైదరాబాద్ : భారతీయ మైనారిటీస్ లీగల్ కౌన్సిల్ (BMLC) జాతీయ యువజన అధ్యక్షుడు అడ్వొకేట్ మిర్ ఖుర్రం అలీ పిలుపునిచ్చారు. నేడు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాద్లో నిర్వహించబోయే ఆల్ ఇండియా ముస్లిం లీడర్స్ కాన్ఫరెన్స్లో పాలుపంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ కాన్ఫరెన్స్ రాజకీయాలకు అతీతంగా, ముస్లింల హక్కుల కోసం ఒక మౌలికమైన ఉద్యమంగా మారుతుందన్నారు. రాజకీయాలకు సంబంధం లేకుండా, మతపరమైన పెద్దలు, సామాజిక కార్యకర్తలు, అడ్వొకేట్లు, ఎన్జీఓలు, విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు అందరూ ఇందులో పాల్గొనాలి. ముస్లింలపై




అన్ని రంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు ఇది ఒకతాటిపైకి వచ్చే సమయం అని మిర్ ఖుర్రం అలీ తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ ప్రధాన ఉద్దేశ్యం దేశవ్యాప్తంగా ముస్లింలకు న్యాయం సాధించడమేనని ఆయన వివరించారు. ముస్లింలను ఓటు బ్యాంకులుగా వాడుకునే రాజకీయ ధోరణికి ముగింపు పలకాలి. మేము దేశ పౌరులం, పన్నులు చెల్లిస్తాం, కానీ సమాన ప్రతినిధిత్వం అందదు. ఈ పరిస్థితిని మార్చడానికి మనం కలిసికట్టుగా పని చేయాలి అని అన్నారు. కాన్ఫరెన్స్‌కు మౌలానా హకీమ్ సయ్యద్ షా ఖైరు ద్దీన్ సూఫీ అధ్య క్షత వహించనున్నారు. AIMLC జాతీయ అధ్యక్షుడు మిర్ ఇనాయత్ అలీ బాఖ్రీ ఈ కార్యక్ర మాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. తెరాస, కాంగ్రెస్, బీజేపీ వంటి పార్టీల ముస్లిం నాయకులు సహా వివిధ మతపరమైన నేతలందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణా ముస్లింలు పెద్ద ఎత్తున హాజరై ఈ కాన్ఫ రెన్స్‌ను విజయవంతం చేయాలి. ఇది మన హక్కుల కోసం సాగే ఉద్యమానికి ఒక ఆరంభం కావాలి, అని మిర్ ఖుర్రం అలీ పిలుపునిచ్చారు.